www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

మంగళవారం 01, అక్టోబర్ 2024 పేజీలు: 04




# ఓర్వలేకే తప్పుడు ప్రచారాలు..

## నీతి, నిజాయితీకి మారుపేరు ఝాన్సీ యశస్విని రెడ్డి


- స్వంత ఖర్చులతో సేవా కార్యక్రమాలు
- పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు..
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి..
- నేటి ఫోకస్‌న్యూస్‌తో పాలకుర్తి ప్రజలు..

నేటి ఫోకస్ న్యూస్, (తొర్రూర్):

**అబద్ధం అతికినంత అందంగా నిజం అతకదు.** కాచే చెట్టుకు రాళ్ల దెబ్బలు అనే సామెత ఉన్నట్టు ఎవరు ఏందో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు తెలుసు కాబట్టే.. మొన్న జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఝాన్సీరెడ్డి కోడలు యశస్విని రెడ్డికి ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించారు. ఆ కృతజ్ఞతతోనే ఝాన్సీరెడ్డి రుణం తీర్చుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులైన అందరికి పథకాలు అందేల కృషి చేస్తున్నారని పాలకుర్తి నియోజక వర్గంలోని మాటేడు గ్రామ నాయకులు మహంకాళి దేవేందర్, కలువకొలను. దినేష్‌రాజ్, మహంకాళి రామచందర్, ఒంగురి యేసయ్య అంటున్నారు. ఎవరెన్ని నిందారోపణలు చేసినా మేము నమ్మ మంటున్నారువారు. ఎవరెందుకు చెప్పిస్తున్నారో.. ఏ ప్రయోజనాల కోసం అసత్య ఆరోపణలు చేస్తున్నరో తెలుసంటున్నారు.

2వ పేజీలో..





# ఓర్వలేకే తప్పుడు ప్రచారాలు

(మొదటిపేజీ తరువాయి..)

ఝాన్సీరెడ్డి ప్రతి గ్రామాన్ని తిరుగుతూ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకుంటున్నారో తెలుసుకొని వారి సమస్యలు తీరుస్తుందని, ఆమె చేసే మంచి పనులను చూసి ఓర్వలేక కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వారు వాపోయారు. ఒక వేళ విమర్శలు చేయాలంటే ఎంపీ, ఎమ్మెల్యే లేదా జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ లేదా ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వం నుండి నియోజకవర్గ, లేదా మండల, గ్రామాలకు వచ్చే సంక్షేమ పథకాల నిధులు కాజేసి, ప్రభుత్వానికి తప్పుడు లెక్కలు చూపే వారిపై,లేదా ఎన్నికల్లో హామీలను ఇచ్చి నెరవేర్చపోతే, ప్రభుత్వం నుండి అందవలసిన పథకాలు ఆలస్యమైన నిలదీసే హక్కు ప్రతిపక్షాలకు, మీడియాకు ఉంటుంది.ఇటు ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, అటు ప్రతిపక్షాలు, మీడియా సంస్థలు ప్రశ్నించవచ్చు. ఏ ప్రజాప్రతినిధి పైన చేసే తప్పిదాలను గుర్తించి ఆరోపణలు చేయవచ్చు. అంతేకాదు విచారణ చేపట్టాలని ప్రభుత్వం మీద వత్తిడి తీసుకరావచ్చు. ప్రజల శ్రేయస్సు కోసం మాట్లాడడం, వారి పక్షాన గొంతు వినిపించడం మంచిదే అందరు ఆమోదిస్తారు. అంతేకాని ఝాన్సీరెడ్డి తన స్వంత ఖర్చులతో యువతకు ఉపాధి కల్పించే స్కిల్ డెవలప్‌మెంట్ ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు. కొన్ని సాంకేతిక కారణలచే ఆలస్యం అయినంత మాత్రాన తనేదో తప్పు చేసినట్లు ప్రభుత్వ సొమ్మును, ప్రజల సొమ్మును కాజేసినట్లు తప్పుడు ప్రచారం,అసత్య ఆరోపణలు గుప్పించడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా వాస్తవాలను తెలుసుకొవాలని వారు హితవు పలికారు. ఏది ఏమైన నిజం నిలకడమీద తెలుస్తుందని వారన్నారు.

### అనుమాండ్ల ఝాన్సీరెడ్డి నిస్వార్థ సేవకురాలు: మహంకాళి దేవేందర్



అనుమాండ్ల ఝాన్సీరెడ్డి నిస్వార్థ సేవకురాలు, తన స్వంత ఖర్చులతో అనేక మందికి సహాయం చేసింది, ఇంకా చేస్తునే ఉన్నారు. ఈ విషయాలను విస్మరించి, ఆమెపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని వాటిని మానుకోవాలని దేవేందర్ అన్నారు.

### ఓర్వలేకనే ప్రతిపక్ష నేతల తప్పుడు సంకేతాలు: దినేష్ రాజు



ఝాన్సీరెడ్డి ఆమె కోడలు యశస్వీని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని తిరుగుతు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని పార్టీలకతీతంగా వారి వంతు సహాకారం చేస్తున్నారని, ఓర్వలేకనే ప్రతిపక్ష నేతలు, మరి కొందరు నిందలు వేస్తు ప్రజల్లోకి తప్పుడు సంకేతాలను పంపుతున్నారని ఇది సరైన పద్ధతి కాదని కలవకొలను. దినేష్ రాజు అన్నారు.

### ప్రజాసేవ చేసే వారిపై గిట్టని వాళ్లు వేసే నిందలు: ఒంగూరి యేసయ్య



పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రజలు తమ కుటుంబ సభ్యులుగా భావించి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డి వారి కష్టసుఖాలు తిరుస్తున్నారు. ఇలా నిత్యం ప్రజల నడుమ ఉంటూ ప్రజాసేవ చేసే వారిపై గిట్టని వాళ్లు వేసే నిందలు చేసే దుష్ప్రచారాలను ప్రజలు ఎప్పటికీ నమ్మరని ఒంగూరి యేసయ్య అన్నారు.

### ప్రజా ఆధరణ చూసి ఓర్వలేక నిందలు స్తున్నారని..: మహంకాళి రామచందర్




కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా ఉన్నాయని, వాటిని ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని , ప్రజా ఆధరణ చూసి ఓర్వలేక, పనికట్టుకొని పథకం ప్రకారం లేనిపోని నిందలేస్తున్నారని వారు చేసే అసత్య ఆరోపణలను ఎన్ని చేసిన నియోజక వర్గ ప్రజలు నమ్మేస్థితిలో లేరని మహంకాళి.రామచందర్ అన్నారు.

# పశు వైద్యశాల స్థలం కబ్జా..

- దానం ఇచ్చిన వ్యక్తికే తిరిగి నాలుగు గుంటల స్థలం నమోదు
- రికార్డులను తారుమారు చేసిన రెవెన్యూ అధికారులు
- 29 గుంటలకు 23 గుంటలే రికార్డుల్లో మిగిలినది అక్రమంగా అమ్ముకున్నారు
- సమాచార హక్కు చట్టంతో ఆధారాలు సేకరించి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు
- ఎంసిపిఐ మండల కన్వీనర్ మర్రిపెల్లి మొగిలి

**కేసముద్రం, (నేటి ఫోకస్‌న్యూస్)-సెప్టెంబర్ 30:**

మండలం కేంద్రంలోని పశువైద్యశాలకు కేటాయించిన భూమి కబ్జాకు గురైనట్లు ఎంసీపీఐ మండల కన్వీనర్ మర్రిపెల్లి మొగిలి అన్నారు. పశువైద్యశాల కబ్జాకు గురైన విషయాన్ని రెవెన్యూ రికార్డుల తో సహా సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కేసముద్రంలో మర్రిపెల్లి మొగిలి మాట్లాడుతూ పశువైద్యశాలకు 50 ఏళ్ల క్రితం సర్వే నెంబరు 305లోని 29 గుంటల భూమిని గ్రామానికి చెందిన ఈరసాని రాంమోహన్రెడ్డి దానం చేశారని తెలిపారు. ఇట్టి స్థలం కేసముద్రం-వరంగల్ రహదారి వెంట ఉండడంతో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రోడ్డువైపున 6 గంటల స్థలాన్ని వదిలి 23 గుంటల్లో పశువైద్యశాలను నిర్మాణం చేసినట్లు తెలిపారు. ఈ సర్వే నెంబరులో రోడ్డు కోసం వదిలిన ఖాళీ స్థలాన్ని 2014లో స్థలం దానం ఇచ్చిన ఈరసాని రాంమోహన్ రెడ్డి పేరిట సర్వే నెంబరు 305/1తో 4 గంటలను తిరిగి రెవెన్యూ రికార్డుల్లో అప్పటి రెవెన్యూ అధికారులు అక్రమంగా నమోదు చేసినట్లు ఆరోపించారు. సమాచార హక్కు చట్టం ప్రకారం ఈ సర్వే నెంబరు వివరాలను సేకరించగా ఈ విషయం బట్టబయలు అయిందని ఆయన తెలిపారు. ఇదే సర్వే నెంబరులో 305/2తో మరో 3 గుంటలను 'ఆబాది' కింద నమోదు చేసినట్లు తెలిపారు. పశువైద్యశాలకు కేటాయించిన భూమిలోంచి అక్రమంగా 7 గుంటలను రెవెన్యూ రికార్డులను మార్చడంతో సదరు ఈరసాని రాంమోహన్ రెడ్డి ఆయన కుమారుడు ఈరసాని వెంకటేశ్వర్లు కలిసి ఇతరులకు అక్రమంగా డోర్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ ద్వారా ప్లాట్లుగా విక్రయించినట్లు ఆరోపించారు. 305/1 సర్వే నెంబరులో 4 గుంటలు వ్యవసాయ భూమిగా నమోదైనప్పటికీ నాలా కన్వర్షన్ లేకుండా కేవలం డోర్ నెంబరు ద్వారా రిజిస్ట్రేషన్లు చేసినట్లు తెలిపారు. కావున దయామయులైన జిల్లా కలెక్టర్ స్పందించి ఇట్టి విషయంపై విచారణ జరిపి పశువైద్యశాల ప్రహరీ వెంట అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన ప్లాట్ల రిజిస్ట్రేషన్ల ను రద్దు చేసి భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట ఎంసిపిఐ మండల సహాయ కన్వీనర్ జాటోత్ బిచ్చా నాయక్ ఉన్నారు.



శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్, మహబూబాబాద్ గారికి [illegible] ... 09-2024

అయ్యా!

విషయం : మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కేసముద్రం విలేజిలోని పశువుల ఆస్పత్రికి దానం ఇచ్చిన భూమిని అక్రమంగా రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకం పొందారు. అంతేకుండా ఇదే భూమిని ఇతరులకు డోర్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసిన విషయంపై ఫిర్యాదు.

పై విషయానుసారం తమరికి తెలియ చేయునది ఏమనగా, నేను అనగా మర్రిపెల్లి మొగిలి S/o రాజమల్లు, R/o గ్రామం కేసముద్రం విలేజ్, మండలం కేసముద్రం, జిల్లా మహబూబాబాద్.

కేసముద్రం విలేజిలో పశువైద్యశాలకు 50 ఏళ్ల క్రితం సర్వే నెంబరు 305లోని ఎ.0.29 గుంటల భూమిని గ్రామానికి చెందిన లేట్ ఈరసాని రాంమోహన్‌రెడ్డి దానం చేశారు. ఇట్టి స్థలం కేసముద్రం-వరంగల్ రహదారి వెంట ఉండడంతో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రోడ్డువైపున 6 గంటల స్థలాన్ని వదిలి ఎ.0.23 గుంటల్లో పశువైద్యశాలను నిర్మాణం చేశారు. ఈ సర్వే నెంబరులో రోడ్డు కోసం వదిలిన ఖాళీ స్థలాన్ని 2014లో తిరిగి దానం ఇచ్చిన ఈరసాని రాంమోహన్‌రెడ్డి పేరిట సర్వే నెంబరు 305/1తో ఎ.0.04 గంటలను రెవెన్యూ రికార్డుల్లో అప్పటి రెవెన్యూ అధికారులు అక్రమంగా నమోదు చేశారు. ఇదే సర్వే నెంబరులో 305/2తో మరో ఎ.0.03గుంటలను 'ఆబాది' కింద నమోదు చేశారు.


పశువైద్యశాలకు కేటాయించిన భూమిలోంచి అక్రమంగా ఎ.0.07గుంటలను రెవెన్యూ రికార్డులను మార్చడంతో సదరు ఈరసాని రాంమోహన్‌రెడ్డి ఆయన కుమారుడు ఈరసాని వెంకటేశ్వర్లు కలిసి ఇతరులకు అక్రమంగా డోర్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ ద్వారా ప్లాట్లుగా విక్రయించారు.

305/1 సర్వే నెంబరులోని ఎ.0.04గుంటలు వ్యవసాయ భూమిగా నమోదైనప్పటికీ నాలా కన్వర్షన్ లేకుండా డోర్ నెంబరు ద్వారా రిజిస్ట్రేషన్‌లు చేశారు.

కావున దయామయులైన తమరు స్పందించి ఇట్టి విషయంపై విచారణ జరిపి పశువైద్యశాల ప్రహరీ వెంట అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన ప్లాట్ల రిజిస్ట్రేషన్‌లను రద్దు చేసి భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని తమరిని వేడుకుంటున్నాను.

దీని వెంట
1) 305 సర్వే నెంబరు 2006 నుంచి 2020 వరకు పహాణీలను
2) ధరణిలో 305/1, 305/2, 305/3 సర్వే నెంబరు వివరాలను జతపరుస్తున్నాను.

ఇట్లు
మీ విధేయుడు
(మర్రిపెల్లి మొగిలి)
S/o రాజమల్లు,
R/o గ్రామం కేసముద్రం విలేజ్,
మండలం కేసముద్రం,
జిల్లా మహబూబాబాద్.
సెల్ : 7396326289



Prajavani Acknowledgement Receipt

| | |
|---|---|
| Name | :M Mogili |
| Mobile No. | : 7396326289 |
| Address | :Kesamudram,Kesamudram,Kesamudram |
| Village | :KESAMUDRAM |
| Mandal | :KESAMUDRAM |
| Grievance Subject | :Requests |

Your Grievance is Registered vide Registration no.RDOMB/E/2024/00104 On30-09-2024Please keep the registration number for all future correspondence. Your Grievance is sent to Revenue Divisional Officer mahabubabad



# మున్సిపల్ సిబ్బంది ఆరోగ్యమే మా ధ్యేయం

- మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్, చెర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 30:**

పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో కార్యాలయంలో సోమవారం మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆఫీసు శానిటేషన్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు ఈసందర్భంగా ఛైర్మెన్, కమీషనర్ మాట్లాడుతు..సఫాయి అన్న సలాం అన్న సఫాయి అమ్మ సలాం అమ్మ అనే నినాదంతో ప్రతి రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు నిత్యం శానిటేషన్ పనుల్లో నిమగ్నమయి అలాగే ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా వారి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మన పట్టణంలో మురికికాలువలో రోడ్లపై ఉన్న చెత్తను పట్టణాన్ని శుభ్రం చేస్తున్న వారి ఆరోగ్యం పట్ల మా కౌన్సిల్ శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని అందులో భాగంగానే ఈరోజు మెడికల్ క్యాంపు ఏర్పాటు చెయ్యడం జరిగింది. అని మీఇంట్లో వెళ్లే చెత్తను రోడ్లపై మురికి కాలువలో వేయకుండా మా మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి అందచేసి వారిని గౌరవించాలని అన్నారు మేము అడగ్గానే మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసిన మెడికల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు. కౌన్సిలర్ గుగులోత్ శంకర్,నాయకులు దొంగరి శంకర్, బిజ్జాల అనిల్. పేర్ల జంప, తూర్పాటి రవి,మేనేజర్ కట్టస్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు,వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-సెప్టెంబర్ 30:**

పట్టణ కేంద్రంలోని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపి) తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీఎస్ ఎస్ హైస్కూల్ మైదానంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది.ఈ వేడుకల్లో పట్టణంలోని పలు పాఠశాలల,కళాశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి వచ్చి బతుకమ్మలను పేర్చి సంబురాలు చేయడం జరిగింది. ఈసందర్భంగా ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగాధారి సిద్దు మాట్లాడుతూ... తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ అని, బతుకమ్మ ఉత్సవాల్లో తెలంగాణ వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో,ప్రతీ ఒక్కరూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా చాలా ఉత్సాహంగా జరుపుకునే సాంప్రదాయం ఉంది అని తెలిపారు.నిజాం విముక్తి పోరాటంలో బతుకమ్మ ఉత్సవాలు ప్రజలకు పోరాట వేదికగా మారి సమైక్యంగా పోరాటం చేసేందుకు ఎంతో దోహదం చేసింది అని తెలిపారు.మలిదశ తెలంగాణ ఉద్యమం లో ప్రజలంతా కలిసికట్టుగా బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొని నాటి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యమించి స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసుకున్నారు అని తెలిపారు.తెలంగాణ అస్తిత్వానికి సంబంధించిన ప్రతీ పోరాటంలో కీలక భూమిక పోషించిన బతుకమ్మ విశిష్టతను నేటితరం విద్యార్థిని,విద్యార్థులకు తెలియజేసేందుకు ఏబీవీపి ఈ బతుకమ్మ ఉత్సవాలను ఏర్పాటు చేస్తున్నదన్నా రు. కార్యక్రమంలో ఏబీవీపి పూర్వ రాష్ట్ర నాయకులు పల్లె కుమార్,పైండ్ల రాజేష్, కాగు నవీన్,రాజ్ కుమార్,సంతోష్,నూకల నవీన్, మహేష్,సాయి, గణేష్,రవి,విక్కి, సంతోష్, శ్రీనాథ్ పాల్గొన్నారు.


# నీటి వృధాను అరికట్టడంపై అవగాహన ర్యాలీ

**నేటి ఫోకస్ న్యూస్ శేరిలింగంపల్లి**

మియాపూర్ డివిజన్ పరిధిలోని ముజఫర్ అహ్మద్ నగర్ లో వాటర్ ఎయిడ్ ఇండియా కమ్యూనిటీ పేసిలటర్ దేవదాస్ మాట్లాడుతూ నీటి వృధాను అరికట్టి, లీకేజీల గుర్తించి సత్వరం వాటి మరమ్మత్తులు చేసుకోవాలని అవగాహన కార్యక్రమం గురించి వివరిస్తూ ఎం.ఎ నగర్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు దోర్నాలరవికుమార్, సురేష్ యాదవ్, కదుకుంట్ల రాంబాబు, బిజెపి నాయకులు ప్రవీణ్ గౌడ్, అనిల్ రెడ్డిల బృందం స్థానికంగా ఉన్న ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీనివాస్, విద్యార్థులతో కలిసి ర్యాలీగా బయలుదేరి కాలనీలో వీధి వీధి తిరుగుతూ సేవ్ వాటర్, సేవ్ లైఫ్ అంటూ నినాదాలు చేస్తూ కాలనీ కలియ తిరిగారు. నీటి విలువ గురించి తెలియపర్చుతూ నీటి వృధాను అరికట్టాలని, ప్రతీ ఇంట్లో నీటి నిలువ ట్యాంకులు నిండితే వెంటనే నల్ల కట్టేసి ఇతరుల అవసరాల కోసం వారికి ఆ నీరు




ఉపయోగ పడుతుంది అని వృథాగా రోడ్ల పైకి, డ్రైనేజ్ లో కి వదలవద్దు అని తెలియ జేశారు. హైటెక్ జోన్ లో నీటి ఇబ్బందులు రాకుండా ప్రతీ గృహ నిర్మాణ దారుడు ఇంకుడు గుంతలు విధి గా ఏర్పాటు చేసుకోవాలి అని, అలాగే లీకేజీ లాంటివి ఉంటే వెంటనే మరమ్మత్తులు చేసుకోవాలని మానవుని దైనందిన జీవితంలో నీటి యొక్క అవసరత, దాని పొదుపు గా వాడుకోవాలిసిన ఆవశ్యకతను బండి రామకృష్ణ గౌడ్, కదుకుంట్ల రాంబాబు లు వివరిస్తూ భూగర్భ జలాలు సమృద్ధిగా పెరిగితే అవి మనకు ఉపయోగ పడతాయి కాబట్టి దీనిపై ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పిస్తూ ఉండాలని అన్నారు. లేదంటే పొరుగు రాష్ట్ర మైన కర్ణాటక నీటి కష్టాలు వస్తాయని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నవీన్ నేత, మధు, శ్రీకాంత్, సత్య రాజ్, నాగేష్, హీరా వర్థన్, సుమన్ లతో పాటు కాలనీ ప్రజలు పాల్గొన్నారు




## అపార్ట్మెంట్ కోసం రోడ్డును ధ్వంసం చేశారు

**-అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



వనపర్తి జిల్లా కేంద్రంలోని 30 వ వార్డు ఐజయ్య నగర్ కాలనీలోని రోడ్ నెంబర్ 4లో అపార్ట్మెంట్ నిర్మాణం కోసం పక్కనున్న సిసి రోడ్డును ధ్వంసం చేశారని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ ఆరోపించారు. స్థానిక కౌన్సిలర్ వాకిటి శ్రీధర్ ఆధ్వర్యంలో అభివృద్ధికి విఘాతం కలిగించి అవినీతికి పాల్పడ్డాడని నాటి మంత్రి పక్కన చేరి తానే చైర్మన్ అవుతానంటూ వార్డు ప్రజలను నమ్మించి అధికారం అడ్డుపెట్టుకొని గెలిచాడని అన్నారు. సోమవారం తాను వార్డు పరిశీలనకు వెళ్ళినప్పుడు కాలనీవాసులు ధ్వంసమైన రోడ్డు గురించి తన దృష్టికి తెచ్చారని చెప్పారు. రోడ్డు విధ్వంసం పై వెంటనే ఎమ్మెల్యే మేఘారెడ్డికి, కలెక్టర్ ఆదర్శ్ సురభి దృష్టికి తీసుకు వెళ్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

## అన్యాయం అనిపిస్తే నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చు

**-ప్రజావాణిలో ఫిర్యాదుదారులకు హామీ ఇచ్చిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



ఏదైనా పంచాయతీ ఏర్పడి న్యాయం అనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ లో నిర్భయంగా ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం ప్రజావాణిలో భాగంగా ఫిర్యాదుదారులకు ఆయన భరోసా కల్పించారు. ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని కోరారు. చట్టపరమైన కేసులను పోలీసులు నిశితంగా గమనించి దోషులపై కేసులు నమోదు చేసి శిక్షలు పడేలా చూడాలని కోరారు. ఈ మేరకు సోమవారం 12 మంది ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

# నిలిచి పోయిన అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలి

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

గత ప్రభుత్వ హయాంలో చేపట్టి నిలిచిపోయిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. సోమవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ (స్థానిక సంస్థలు) ను కలిసి వినతి పత్రం అందజేశారు. వనపర్తి జిల్లాను భవిష్యత్తు తరాలకు అణువుగా ఉండే విధంగా తమ అధినేత మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి రోడ్ల విస్తరణ, బైపాస్ రోడ్, సామూహిక కూరగాయల మార్కెట్, వే సైడ్ మార్కెట్ వంటి ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి పనులు పూర్తిచేసి చివరి దశలో ఉన్న వాటిని పూర్తి చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తోందని విన్నవించారు. రోడ్ల విస్తరణలో సుమారు 90 శాతం తమ ప్రభుత్వ హయాంలో



పూర్తి చేశామని తెలిపారు. కన్యకా పరమేశ్వరి దేవాలయం ముందు రోడ్ల వెడల్పు చేయకుంటే గుడి కోసం ఇచ్చిన స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సూచించారు. అలాగే డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిసర ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్ పరంజ్యోతి నందిమల్ల అశోక్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని అమలు చేయాలి

**-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు.**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనను వెంటనే గ్రామాలలో అమలు పరచాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు సోమవారం జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో విజ్ఞప్తి చేశారు. కార్పొరేట్ కంపెనీల రాకతో గ్రామీణ ప్రాంతాల్లో మనుమరుగైపోతున్న చేతి వృత్తులు కమ్మరి కుమ్మరి ఎరుకలి చాకలి మంగలి వడ్రంగి దర్జీ చేపల వేట చెప్పులు కుట్టడం మెకానిక్ వెల్డింగ్ తదితర 14 రకాల చేతివృత్తుల వారిని ఆదుకునేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ



ఎంతో ప్రతిష్టాత్మకంగా విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. గ్రామ పంచాయతీలలో నోడల్ అధికారిగా దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వానికి పంపాల్సిన పంచాయతీ సెక్రటరీ లు ఆ పని చేయడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో పోతు శ్రీనివాసులు కాటమోని శ్రీనివాస్ గౌడ్ పోతు తిరుపతయ్య మన్యం వడ్డే వెంకటయ్య పెద్ది శేఖర్ వాకిటి రాములు రామకృష్ణ కుమ్మరి వీరేష్ యాదగిరి పెద్ది రమేష్ గొల్ల అంజి రాజు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**బోయిన్ పల్లి ప్లే గ్రౌండ్ లో క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్, బోర్డు సీఈఓ మధుకర్ నాయక్**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సెప్టెంబర్ 30:**

బోయిన్ పల్లి ప్లే గ్రౌండ్ లో స్టూడెంట్స్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ్ స్కూల్స్ మరియు హాస్టల్స్ జోనల్ లెవెల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సెలెక్షన్స్ జరిగాయి. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతూ పాటు క్రీడల్లో రాణించాలని, రాష్ట్ర జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని క్రీడల్లో మంచి భవిష్యత్తు ఉంది అని తెలిపారు. పోటీలో పాల్గొన విద్యార్థులను మెచ్చుకున్నారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పి.ఈ.టి, డ్రిల్ల్ మాస్టార్లను ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా క్రీడాలకు పెద్ద పీఠం వేసిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కూడా ఆటలాంటే ఆసక్తి అన్ని గుర్తు చేశారు. కామన్ వెల్త్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన నికెత్ జరీన్ కు, ప్రముఖ క్రికెటర్ సిరాజ్ కు గ్రూప్ 1 పోస్టులతో పాటు 600 గజాల ఇళ్ల స్థలాలని కేటాయించారని శ్రీ గణేష్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు అధికారి దేవేందర్, ప్రిన్సిపాల్ లాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముప్పిడి మధుకర్, హరికృష్ణ, ముఖేష్, తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం సేకరణ వేగవంతం చేయాలి





## -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

కస్టమ్స్ మిల్లింగ్ రైస్ సేకరణను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం తన ఛాంబర్ లో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గత సమీక్షా సమావేశంలో రైస్ మిల్లర్ల నుండి రోజువారీగా సేకరించాల్సిన బియ్యం సేకరించకపోవడంపై సంబంధిత అధికారుల నిర్లక్ష్యాన్ని కలెక్టర్ తప్పు పట్టారు. బియ్యం ఇవ్వని రైస్ మిల్లులలో తనిఖీలు చేయాలని ఖరీఫ్ సీజన్లో ఇచ్చిన వడ్లు వాస్తవంగా ఉన్నాయా లేవా అనేది తనిఖీ చేసి సరిగ్గా నిలువలు లేకుంటే కేసులు బుక్ చేయాలని ఆదేశించారు. రెండు రోజుల్లో రైస్ మిల్లులు తనిఖీ చేసి తనకు నివేదిక ఇవ్వాలని మిల్లర్ల నుండి రైస్ ఇప్పించే బాధ్యత డిప్యూటీ తహసిల్దార్లు తీసుకోవాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**అక్టోబర్ 5న వరి కొనుగోలుపై జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేయాలి**

వరి కొనుగోలు పై కొనుగోలు కేంద్రాల ఇన్చార్జ్ లు లారీ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు వ్యవసాయ విస్తరణాధికారులకు అక్టోబర్ 5న జిల్లాస్థాయి అవగాహన సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధిత శాఖల అధికారులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ ఏడాది సన్న రకాలకు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని గతంలో కంటే మూడంతలు అధిక వడ్లు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్ జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్ జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్ జిల్లా కో-ఆపరేటివ్ అధికారి ప్రసాద్ రావు జిల్లా తూనికలు కొలతల అధికారి సత్యనారాయణ డిపిఎం అరుణ డిఎం ఇర్ఫాన్ డీటీలు తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు ఉపయోగపడే కమ్యూనిటీ హాల్ ను త్వరగా నిర్మించండి

**బోర్డు సీఈఓ మధుకర్ నాయక్, ఎమ్మెల్యే శ్రీ గణేష్ లు ప్రత్యేక చొరవ తీసుకొని కమిటీ హాల్ పనులను పూర్తి చేయాలి**

**మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు టి.ఎన్ శ్రీనివాస్**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సెప్టెంబర్ 30:

కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్, ఎమ్మెల్యే శ్రీ గణేష్ లు ప్రత్యేక చొరవ తీసుకొని, రెండవ వార్డు రసూల్ పురలోని కట్టమైసమ్మ, కృష్ణ నగర్ కమ్యూనిటీ హాల్ ను త్వరగా నిర్మించాలని, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు టి.ఎన్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడు రెండో వార్డు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి టి.ఎన్ శ్రీనివాస్ కమ్యూనిటీ హాల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దివంగత ఎమ్మెల్యే సాయన్న కమ్యూనిటీ హాల్ ను సాంక్షన్ చేయించి మొదటగా 10 లక్షలు మరియు ఏడు లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా కమిటీ హాల్ పూర్తిస్థాయిలో నిర్మాణం కాకపోవడం వలన స్థానిక ప్రజలకు ఎంతో ఇబ్బంది కలుగుతుందని చెప్పారు. కంటోన్మెంట్ బోర్డ్ సీఈఓ మధుకర్ నాయక్, ఎమ్మెల్యే శ్రీ గణేష్ లు ప్రత్యేక చొరవ తీసుకొని కమిటీ హాల్ నిర్మాణం పూర్తయ్యే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పనస సంతోష్, కుమార్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దేవలపల్లి శ్రీనివాస్, శ్యామ్ రెడ్డి, శ్రీనివాస్, యాఫావ్, బుచ్చి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# విద్య తో పాటు మానవత విలువలు పెంపొందిస్తున్న యూరో కిడ్స్

**కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి**

నేటి ఫోకస్ న్యూస్, బోడుప్పల్:




యూరో కిడ్స్ పాఠశాలలో ప్రిన్సిపాల్ దీపం గోయల్ ఆధ్వర్యంలో ..దాన ఉత్సావ్.. కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి పాల్గొని లాలన అనాథ ఆశ్రమం విద్యార్థులకు నిత్యవసర సామాగ్రి, పుస్తకాలను అందించారు. విద్యార్థులను చిన్ననాటి నుండి ఇతరులకు సహాయం చేసే విధంగా తీర్చిదిద్దుతూ ఉన్నత విలువలను పెంపొందిస్తున్నందుకు యూరో కిడ్స్ యజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో యూరో కిడ్స్ స్కూల్ ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు

# తీన్మార్ మల్లన్నపై కేసులు పెడితే ఉద్యమిస్తాం



## -బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ సాగర్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

బీసీల పక్షాన నిరంతరం శ్రమిస్తూ, బీసీల రాజ్యాధికారమే ధ్యేయంగా అడిగిడుతున్న తీన్మార్ మల్లన్నపై కేసులు పెడితే ఉద్యమం తప్పదని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ సాగర్ అన్నారు. బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో సోమవారం తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి, ముదిరాజ్ నాయకుడు మైత్రి యాదయ్య కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈడబ్ల్యూఎస్ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం అగ్రవర్ణాల తొత్తుగా మారిందని, వారి శాతాన్ని లెక్క తీసి అంతే అమలు చేసి బీసీలకు న్యాయపరమైన రావలసిన వాటా దక్కాల్సిందే అని అన్నారు. బీసీ గొంతులపై దాడులు చేస్తే లక్ష గొంతులు పుట్టుకొస్తాయని, ప్రశ్నిస్తూ చూస్తూ ఊరుకునే పరిస్థితిలో లేమని రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలకు సిద్ధమవుతామని బీసీల సత్తా చూపే టైం దగ్గరలో ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మల్లన్న టీం సభ్యులతో పాటు బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి. శేఖర్, బీసీ సమాజ్ సభ్యుడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఉసురుతాకి పోతావు రేవంత్ రెడ్డి

**ప్రజా పాలన అంటే... పేద ప్రజల ఇండ్లను.. కూల్చడమేనా**

**బి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.. వేముల మారయ్య**

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:



ప్రజా పాలన అంటే.. పేద ప్రజల ఇళ్లను కూల్చడమేనా.. ఆ ప్రజల ఉసురు తాకి పోతావు రేవంత్ రెడ్డి అని బి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య మండిపడ్డారు. బి ఆర్ టి యు రాష్ట్ర కార్యాలయంలో వేముల మారయ్య మాట్లాడుతూ.. హైడ్రా పేరుతో.. పేద ప్రజల గుండెల్లో అడలెత్తిస్తున్న.. రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసిన పాపాన.. పేద ప్రజల ఇండ్లను ధ్వంసం చేస్తూ భయాందోళనలకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. బడా బాబుల ఫామ్ హౌస్ ..జోలికి పోకుండా.. రెక్కాడితే.. డొక్కాడని.. నిరుపేదల బతుకులను ఆగం చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఆయన జోష్యం చెప్పారు.

# జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలిని మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్ ,ఉప్పల్:



జిహెచ్ఎంసి కార్యాలయంలో కమిషనర్ అమ్రపాలిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన అన్ని డివిజన్లలో సీసీ రోడ్డు, జిమ్, కమ్యూనిటీ హాల్, స్మశానవాటిక, వివిధ సమస్యల గురించి జిహెచ్ఎంసి కమిషనర్ అమ్ర పాలి తో చర్చించడం జరిగింది. పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరడం జరిగింది. దీనికి స్పందించిన కమిషనర్ పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, దేవేందర్ రెడ్డి, బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్, గంధం నాగేశ్వరరావు, ప్రవీణ్ ముదిరాజ్, నవీన్ గౌడ్, మహేష్ గౌడ్, జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.